# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక


## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 30 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఏప్రిల్ | 30-4 -2025 | వెల : .రూ. 5.00




## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

- ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 29 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్** తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు- సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విడుదలయిన పదో తరగతి

-మిగతా 2 లో



## మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

**లోటుపాట్లు లేకుండా పక్కాగా భద్రత చర్యలు**

- చారిత్రక ప్రాంతల సందర్శనకు ఏర్పాటు చేయండి
- అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ ఏప్రిల్ 29 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** మిస్ వరల్డ్ పోటీలను కట్టుదిట్టమైన భద్రత మధ్య నిర్వహించాలని, ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులనురేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా

-మిగతా 2 లో



## పహల్గాం దాడిపై పార్లమెంటులో చర్చిద్దాం

**సభలను అత్యవసరంగా సమావేశ పర్చండి**
**మోడీకి కాంగ్రెస్ అగ్రనేతల లేఖ**

**న్యూఢిల్లీ ఏప్రిల్ 29 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో అత్యవసరంగా పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. అత్యవసరంగా పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని లేఖలో

-మిగతా 2 లో



## పాక్ ప్రతినిధుల్లా కాంగ్రెస్ నేతల తీరు


- సోషల్ మీడియాలో మోడీపై అభ్యంతకర పోస్టులు
- పాక్ నేతలు రీ ట్వీట్ చేయడం దేనికి సందేశం
- కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 29 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** పాకిస్తాన్ ఆలోచనల ప్రకారం కాంగ్రెస్ వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరిచి ప్రధానమంత్రిని కించపరిచేలా సోషల్ మీడియా పోస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. దాయాది దేశంతో యుద్ధమేఘాలు కమ్ముకున్న సమయంలో.. బాధ్యతాయుత ప్రతిపక్షంగా

-మిగతా 2 లో

## కాశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు

- ఇంటెలిజెన్స్ హెచ్చరికలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** జమ్ముకశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భారత భద్రతా బలగాలు ఉగ్రవాదులను అంతం చేసే పనిలో నిమగ్నమై ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇంటెలిజన్స్ చేసిన ఓ హెచ్చరిక మరింత భయాందోళనకు గురి చేస్తోంది.

-మిగతా 2 లో

## దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి

- రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం
- భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి



**వరంగల్ ఏప్రిల్ 29 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి నిలుస్తుందని రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్న సంకల్పంతో ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ చట్టాన్ని తెచ్చిందని అన్నారు.

-మిగతా 2 లో





## ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో గోల్ మాల్?



### నిజమైన నిరుపేదలకు తీవ్ర అన్యాయం

- అధికార పార్టీ నేతల చేతుల్లో ఇందిరమ్మ ఇండ్ల జాబితా
- ఇందిరమ్మ కమిటీలకు అందని సమాచారం
- నాయకుల ఒంటెదు పోకడతో అంతర్గత విభేదాలు
- కార్యాలయాలకే పరిమితమైన జాబితా
- నాయకుల సిఫారసు జాబితాతో అధికారులు విచారణ
- ప్రతిపక్ష ఎమ్మెల్యేలు హామీ ఇచ్చిన కుటుంబాల పేర్లు గల్లంతు
- ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉన్న చోట..అధికార పార్టీ నేతల పెత్తనం

**హైదరాబాద్,ఏప్రిల్ 29 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఎంపికలో గోల్ మాల్ జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో అధికార పార్టీ నేతలు తలదూర్చడంతో జాబితా తారుమారైనట్లు తెలుస్తోంది. నిజమైన, అర్హులైన లబ్దిదారులను పక్కకు పెట్టి ధనికులు, ఉద్యోగులు, భూస్వాములు, ఇండ్లున్న వారికే ప్రాధాన్యం ఇస్తున్నట్లు

-మిగతా 6 లో



## తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

- 7వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు నిర్ణయం
- సమ్మె పోస్టర్ ఆవిష్కరించిన కార్మిక జెఏసి

**హైదరాబాద్,ఏప్రిల్ 29 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఉద్యోగుల డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో మే 7వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఈ సందర్బంగా సమ్మె సంబంధించిన పోస్టర్ ను ఆర్టీసీ కార్మిక జేఏసీ ఆవిష్కరించింది. మే డే స్ఫూర్తితో ఆర్టిసి సమ్మెకు సిద్దం అయ్యింది. ప్రభుత్వం

-మిగతా 2 లో

# మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

(మొదటి తరువాయి)
ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు .. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్‌లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీ-లు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్‌లో అందాల భామలతో అధ్యాత్మిక పర్యటన ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హదరాబాద్‌లలో హెరిటేజ్ వాక్‌లు ఏర్పాటు- చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్‌లో సుందరాంగులు, అతిథులకు వెలకం డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# పాక్ ప్రతినిధుల్లా కాంగ్రెస్ నేతల తీరు

(మొదటి తరువాయి)
వ్యవహరించాల్సిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని విలువలకు తిలోదకాలిచ్చింది. పాకిస్తాన్, ఉగ్రవాదులు మాట్లాడుతున్న భాషలో.. మాట్లాడుతోంది. పాకిస్తాన్ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతల ఆలోచన ఒకే రకంగా ఉందని అర్థమవుతోందన్నారు. పాకిస్తాన్ మంత్రులు.. భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడితే, దానికి మద్దతుగా కాంగ్రెస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటు. కాంగ్రెస్ నేతలు చేసిన ట్వీవట్లను పాకిస్తాన్ రీట్వీట్ చేయడం.. వీరిద్దరి మధ్య ఉన్న అక్రమ స్నేహబంధానికి అద్దం పడుతోంది. పహల్‌గామ్ ఘటన తర్వాత.. భారతీయుల రక్తం ఉడుకుతోంది. పాక్ కు దిమ్మతిరిగే సమాధానం ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ సమయంలో ప్రధానమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, భారతీయ సైన్యానికి అండగా ఉండాల్సిన బాధ్యతను మరిచిన కాంగ్రెస్ పార్టీ.. ఉగ్రవాదుల భాషలో మాట్లాడుతుండటం అత్యంత హేయమైనచర్య. ప్రధానమంత్రి చిత్రంలో తలను తొలగించి 'గాయబ్'అని పోస్టు చేయడం కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న అసహనానికి నిదర్శనమని అన్నారు. ఈ సారి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మద్దతిచ్చాయి. మజ్లిస్ పార్టీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. మజ్లిస్ పార్టీని ఎదిరించే సత్తా బీజేపీకే ఉందనే సంకేతాలు స్పష్టంగా హైదరాబాద్ ప్రజలకు ఇచ్చాం.. రాబోవు గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ, మజ్లిస్ పార్టీల మధ్యే పోటీ ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో కంటే మోడీ వచ్చాక ఉగ్రవాదం పూర్తిగా తగ్గింది.. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ లో అనేక సార్లు బాంబు బ్లాస్ట్ లు జరిగాయి.. ఉగ్రవాదంపై జీరో టోలరెన్స్ విధానంతో మంచి ఫలితాలు వచ్చాయి.. 370 రద్దు తర్వాత కశ్మీర్ అభివృద్ధి వైపుకు పయనిస్తుంది.. కశ్మీర్ అభివృద్ధి ఈ దేశంలో ఉన్న అంతర్గత శక్తులకు, పాకిస్తాన్ శక్తులకు ఏమాత్రం ఇష్టం లేదు.. శాంతి సమస్యతో ముందుకు వెళ్తున్న కశ్మీర్ ను చూసి పాకిస్తాన్ సహించలేకపోతుంది.. పెహల్గంలో హిందువులు, ముస్లింలను విభజించి, అతి కిరాతంగా కాల్చి చంపారు.. కశ్మీర్ సినిమాను నాడు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకింది.. నేడు పెహల్గం ఘటన అదే కశ్మీర్ ఫైల్స్ సినిమాను తలపించింది.. పెహల్గం ఘటనను యావత్ దేశం వ్యతిరేకిస్తోంది.. దేశం శాంతి, సామరస్యంతో ఉండాలి.. ఉగ్ర శక్తులు భారతాన్ని ఏం చెయ్యలేవు.. భారత ప్రజలు ఐకమత్యంతో కలిసి ముందుకు నడవాలని మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి

(మొదటి తరువాయి)
ఈ చట్టం రైతులకు శ్రీరామరక్ష అని అన్నారు.భూ భారతి 2025 చట్టంపై మంగళవారం వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం భూ భారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు.అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణి వల్ల రైతుల వారసత్వంగా వచ్చే భూమిని అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డాయని, వాటి చిక్కుముడి విప్పడానికే భూ భారతి దోహదపడుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచల వ్యవస్థను తీసుకువచ్చినట్లు- తెలిపారు. సభలో రైతులు కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ప్రజలకు అందినప్పుడు దానికి సార్థకత చేకూరుతుందని, అందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, భూముల సర్వే, మ్యాప్ తయారీ , పెండింగ్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిజాయితీగా పనిచేయాలని, లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వరంగల్ నగర పరిధిలోని 32వ డివిజన్ బిఆర్‌నగర్‌లో మంగళవారం సన్నబియ్యం లబ్ధిదారుడు సింగబోయిన అనిల్ కుమార్ ఎల్లమ్మ ఇంట్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంఎల్ఏ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బల్దియా కమిషనర్ అశ్విని థానాజీ వాకడే భోజనం చేశారు. లబ్ధిదారులు అందించిన ఆతిథ్యానికి ముగ్ధులైన మంత్రులు అన్నదాత సుఖీభవ అంటూ కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించి, నజరానా అందజేశారు.

# నేడు కేబినేట్ భద్రతా వ్యవహారల భేటీ

-పహల్గామ్ ఘటన..పరిణామాలపై చర్చ
-భారత్ గగనతలంపై పాక్‌కు నిషేధం విధించే ఛాన్స్



**న్యూఢిల్లీ ఏప్రిల్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పహల్గాం ఉగ్రదాడి ఘటన తర్వాత మరోమారు కేబినెట్ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. బుధవారం ఉదయం 11.00 గంటలకు ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఏప్రిల్ 23న సమావేశమైన భద్రతా వ్యవహారాల కేబినెట్ పుల్వామా దాడిని ఖండించింది. సిసిఎస్ సమావేశం అనంతరం భారత్ పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాల తగ్గింపుతో పాటు పలు చర్యలను చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దాడికి అనంతర పరిణామాలను కేబినేట్ చర్చించనుంది.
అలాగే ఏదైనా ముఖ్య నిర్ణయాలపైనా చర్చించే అవకాశం ఉంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలోకేంద్ర ప్రభుత్వం వరుసగా కీలక భేటీలు నిర్వహిస్తోంది. దేశ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునే క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. దీనికి ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షత వహించనున్నారు. ఘటన జరిగిన వెంటనే ఈ కమిటీ- ఒకసారి భేటీ- అయిన సంగతి తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన తొలిసారి గత బుధవారం దిల్లీలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నరమేధానికి పాల్పడిన ముష్కరులను శిక్షించడంతో పాటు వారిని ఎగదోస్తున్న శక్తులనూ బాధ్యులుగా నిలబెడతామంటూ పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని వీడే వరకూ పాక్ పట్ల కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. దౌత్య సంబంధాల స్థాయినీ తగ్గించింది. సింధూ జలాల ఒప్పందం అమలును తక్షణమే నిలిపివేసింది. మరోవైపు సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భేటీ అయిన సంగతి తెలిసిందే. పహల్గాంలో పరిస్థితులతో పాటు- భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఇదిలావుంటే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. తమపై ఆంక్షలు విధించిందనే అక్కసుతో భారత్‌పై పాకిస్థాన్ విషం చిమ్మింది. తమ గగనతలంపై మన దేశ విమానాల రాకపోకలపై నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో న్యూదిల్లీ కూడా దీనిపై ప్రతీకార చర్యలకు సిద్ధమైనట్లు- తెలుస్తోంది. పాక్ విమానయాన సంస్థలకు మన గగనతలాన్ని మూసివేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇక, పాకిస్థానీ నౌకలు కూడా భారత పోర్టుల్లోకి రాకుండా నిషేధం విధించనున్నట్లు- తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలో ఉంది. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఓ అధికారి వెల్లడించినట్లు సమాచారం. ఒకవేళ దీనిపై భారత్ నిర్ణయం తీసుకుంటే.. అది పాక్ ఎయిర్‌లైన్లపై పెను ప్రభావం చూపించే అవకాశం ఉంది. పాక్ విమానాలు కౌలాలంపూర్ సహా మలేసియాలోని ఇతర నగరాలు, సింగపూర్, థాయ్‌లాండ్ వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే మన గగనతలాన్ని దాటాల్సిందే. ఇప్పుడు భారత్ నిషేధం విధిస్తే.. దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లేందుకు చైనా లేదా శ్రీలంక మీదుగా విమానాలను మళ్లించాల్సి ఉంటుంది. అప్పుడు ప్రయాణసమయం పెరగడంతో పాటు నిర్వహణ పైనా అదనపు భారం పడుతుంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోయిన పాక్ ఎయిర్‌లైన్లకు ఇది మరింత శరాఘాతంగా మారనుంది.

# నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

(మొదటి తరువాయి)
ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమంలో స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

# పహల్గాం దాడిపై పార్లమెంటులో చర్చిద్దాం

(మొదటి తరువాయి)
కోరారు. వీలైనంత త్వరగా ఏర్పాటు చేసి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం ఎల్లప్పుడూ కలిసి నిలబడతామని చూపించాలని లేఖలో రాహుల్ కోరారు. పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 26 మందికి నివాళులర్పించేందుకు సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా భారత పార్లమెంటు సాక్షిగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాలని లేఖలో తెలిపారు. కాగా.. పహల్గామ్ దాడి జరిగిన వెంటనే తర్వాతి రోజు సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం కూడా చేశారు. భారత ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలకు తాము మద్దతుగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ- సమావేశం నిర్ణయం తీసుకుంది. ఆ తరువాత జరిగిన అఖిల పక్ష సమావేశానికి రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతో పాటు- అన్ని పార్టీల నేతలు హాజరయ్యారు. ఆ సమావేశంలో భారత ప్రభుత్వం చేపట్టే చర్యలన్నింటికీ మద్దతుగా ఉంటామని, వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. అయితే ఆ సమావేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరుకాకపోవడాన్ని మల్లికార్జున ఖర్గే తీవ్రంగా తప్పుబట్టారు. టు-వంటి ముఖ్యమైన సమావేశానికి ప్రధాని మోదీ వచ్చి అక్కడ జరిగిన సంఘటనలను వివరించి ఉంటే బాగుండేదని, ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రధాని మోదీ పార్లమెంటు- సమావేశాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీఎంసీ నేత సుధీప్ బందోపాధ్యాయ, ఆప్ నేత సంజయ్ సింగ్ కూడా ఈ దాడి ఘటన భద్రతా లోపాలను చూపిస్తోందని.. ఈ క్రమంలో భద్రతా లోపాలు ఎందుకు జరిగాయి.. వాటిని ఏ విధంగా సరిచేస్తున్నారు అనే దానిపై ప్రధాని మోదీ జవాబు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాజ్యసభ సభ్యులు కపిల్ సిబల్ కూడా ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఉగ్రవాదంపై దేశం ఏకమైందని.. ప్రపంచానికి సందేశం ఇవ్వడానికి పార్లమెంటులో ఏకగ్రీవ తీర్మానం ఆమోదించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని లేఖలో కోరారు. ఉగ్రవాద దాడుల ఫలితంగా ఉత్పన్నమయ్యే పరిస్థితిని ఎదుర్కోవడానికి సమిష్టి సంకల్పాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.అయితే బైసరన్ లోయ తెరిచిన విషయం తమకు తెలియదని కేంద్రం తెలిపింది. ఇది కచ్చితంగా భద్రతా వైఫల్యమేనని ఎంపీ సుప్రియా సూలే పేర్కొన్నారు.

# కాశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు

(మొదటి తరువాయి)
పహల్‌గామ్ ఘటనను మరవక ముందే కశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉందని ఇంటెలిజన్స్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో 50 పర్యాటక ప్రదేశాలను జమ్ముకశ్మీర్ ప్రభుత్వం మూసివేసింది. దీంతో పబ్లిక్ మార్కులు, గార్డెన్లు ఇతర పర్యటక ప్రదేశాలు మూతబడ్డాయి. అయితే ఇవి మళ్లీ ఎప్పుడు తిరిగి తెరుచుకుంటాయనే విషయంలో స్పష్టత లేదు. ఇంటెలిజన్స్ నుంచి హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

# తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్


(మొదటి తరువాయి)
స్పందించి సమస్యల నివారణకు చర్యలు చేపట్టాలని, మా న్యాయమైన డిమాండ్ ల పై స్పందించాలని జేఏసీ నాయకులూ అన్నారు. ఇక సమ్మెకు ముందు ఆర్టిసి కార్మికులు మే 5 న కార్మిక కవాతు చేపడుతున్నామని, ఆర్టీసీ కళ్యాణ మండపం నుండి బస్సు భవన్ వరకు సమ్మెకు మద్దతుగా ఆర్టీసీ యూనిఫారంలో కవాతు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఇకపోతే, కొన్ని ఆర్టీసీ కార్మికుల సంఘాలు జేఏసీలోకి వస్తామని, మళ్లీ యాజమాన్యాలకు మద్దతుగా మాతో కలవడం లేదని.. యూనియన్ లకు అతీతంగా అందరూ సమ్మెకు కలిసి రావాలని పిలుపు ఇచ్చారు. ఆర్టీసీ విలీనాన్ని సీఎం చేపట్టాలని, ప్రజాపాలన చేయాలని కోరుతున్నట్లు- వారు పేర్కొన్నారు. ప్రైవేటీకరణ మూలమైన ఎలక్ట్రిక్ బస్సు లను ఆర్టీసీ యాజమాన్యం కొని నడపాలని, 2021 వేతన సవరణ చేపట్టాలని వారు కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసి కార్మికులకు ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. 16 వేల మంది రిటైర్ అయిన ఖాళీలను భర్తీ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసారు.

# పాకిస్థాన్ జిందాబాద్ అన్నందుకు కొట్టి చంపారు!

-కర్ణాటకలో క్రికెట్ మ్యాచ్ సందర్భంగా ఘటన

**మంగళూరు ఏప్రిల్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కర్ణాటకలోని మంగళూరు సమీపంలో ఈ నెల 27న జరిగిన ఓ క్రికెట్ మ్యాచ్‌లో ఓ వ్యక్తి పాకిస్థాన్ జిందాబాద్ అని నినదించినందుకు అతడిని కొందరు చావబాదారు. బాధితుడు తీవ్ర గాయాలతో దవాఖానలో మృతి చెందాడు. మంగళవారం పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. కుడుపు గ్రామంలోని ఓ గుడి వద్ద ఈ ఘటన జరిగింది. మృతుడి వివరాలు వెల్లడి కాలేదు.'స్థానిక క్రికెట్ మ్యాచ్‌లో ఈ దుర్ఘటన జరిగింది. 12 మంది నిందితులను అదుపులోని తీసుకున్నాం. కేసు దర్యాప్తులో ఉంది. ప్రజలు శాంతి సామరస్యాలు పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని కర్ణాటక హెూం మంత్రి పరమేశ్వర అన్నారు. కట్టెలతో తీవ్రంగా కొట్టడంతో అంతర్గతంగా రక్త స్రావం జరగడం, సమయానికి వైద్యం అందకపోవడం వల్ల బాధితుడు మృతి చెందినట్టు శవ పరీక్ష నివేదిక వెల్లడించింది.

## 2025 ఏప్రిల్ 30, బుధవారం తెలుగు పంచాంగం



**మాసం- పక్షం**
మాసం: వైశాఖమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం

**తిథి**
తృతీయ: ఏప్రిల్ 29, సాయంత్రం 5:31 PM నుండి ఏప్రిల్ 30, మధ్యాహ్నం 2:12 PM వరకు
చతుర్థి: ఏప్రిల్ 30, మధ్యాహ్నం 2:12 PM నుండి మే 1, ఉదయం 11:06 AM వరకు

**నక్షత్రం**
రోహిణి: ఏప్రిల్ 29, సాయంత్రం 6:47 PM నుండి ఏప్రిల్ 30, మధ్యాహ్నం 4:18 PM వరకు
మృగశిర: ఏప్రిల్ 30, మధ్యాహ్నం 4:18 PM నుండి మే 1, మధ్యాహ్నం 2:02 PM వరకు

**సూర్యోదయం -సూర్యాస్తమయం**
సూర్యోదయం: ఉదయం 5:54 AM
సూర్యాస్తమయం: సాయంత్రం 6:32 PM

**చంద్రోదయం - చంద్రాస్తమయం**
చంద్రోదయం: ఉదయం 7:25 AM
చంద్రాస్తమయం: రాత్రి 9:20 PM

**శుభ సమయాలు**
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:17 AM నుండి 5:05 AM వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:48 AM నుండి 12:38 PM వరకు
అమృతకాలం: సాయంత్రం 5:35 PM నుండి 7:00 PM వరకు

**అశుభ సమయాలు**
రాహుకాలం: ఉదయం 12:17 PM నుండి 1:52 PM వరకు
యమగండం: ఉదయం 7:30 AM నుండి 9:05 AM వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 11:00 AM నుండి 11:50 AM వరకు
సాయంత్రం 3:30 PM నుండి 4:20 PM వరకు
వర్జ్యం: ఉదయం 10:30 AM నుండి 12:00 PM వరకు

# వరంగల్ సభతో కాంగ్రెస్కు వణుకు

**-పాలనలో కాంగ్రెస్ వైఫల్యంతో కేసిఆర్ పిలుపుకు అండగా నిలిచిన లక్షలాది ప్రజానీకం**
**-నిరంజన్ రెడ్డి నాయ కత్వము లో తరలివచ్చిన ప్రజలకు,పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు**
**-జిల్లా అధ్యక్షులు గట్టు,వాకిటి**



**వనపర్తి,ఏప్రిల్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వరంగల్ రజతోత్సవ సభకు కుంభమేళను తలపించే విధంగా తరలివచ్చి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్ అన్నారు. నిరంజన్ రెడ్డి స్వగృహంలో జరిగిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూకుట్రలు, కుతంత్రాలు,దుష్ప్రచారంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు,420 హామీలు అమలు పర్చలేక ప్రజలలో తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకున్నదని విమర్శించారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి పడిగాపులు కాస్తున్న కుంటి సాకులు చెప్పి ప్రభుత్వంలో చలనం లేదని దుయ్యబట్టారు. సభకు వచ్చిన స్పందన చూసి ప్రభుత్వం ఆటంకాలు సృష్టించిందని ట్రాఫిక్ అదుపు చేయడంలో పోలీస్ అధికారులు విఫలమైనారని దానితో 20కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించి ప్రజలు నానా ఇబ్బంది పడ్డారని అయిన మొక్కవోని దీక్షతో లక్షలాది తరలివచ్చి ప్రజలు కె.సి.ఆర్ కి అండగా నిలిచారని అన్నారు. నిరంజన్ రెడ్డి నాయకత్వము లో స్వచ్ఛందంగా తరలివచ్చి సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశములో జిల్లా పట్టణ పార్టీ అధ్యక్షుడు పలుస.రమేష్ గౌడ్,మీడియా కన్వీనర్నందిమల్ల.అశోక్, యువత అధ్యక్షులు సూర్య వంశం గిరి.మాజీ వైస్ చైర్మన్ చంద్ర శేఖర్,నీలస్వామి,తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.


# చికాగో కార్మిక అమరుల స్ఫూర్తితో హక్కులకై పోరాటంచేద్దాం

**-సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జ్ రమేశ్**



**వనపర్తి,ఏప్రిల్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అమెరికా చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం పోరాటంలో అమరులైన కార్మికుల స్ఫూర్తితో కేంద్రం హరించివేస్తున్న కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగించాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం కటికనేని గోపాల్ రావు భవన్ వనపర్తి సిపిఐ కార్యాలయంలో జె చంద్రయ్య అధ్యక్షతన నియోజకవర్గ ముఖ్య నేతలతో మేడే సన్నాహ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మే 1వ తేదీన ప్రతి గ్రామం పట్టణం కార్మిక వాడ, సిపిఐ శాఖలో ఉన్న ప్రతి గ్రామంలో ఎర్రజెండాలను ఎగరవేయాలి అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను హక్కులను హరించి వేస్తున్న దుర్మార్గాన్ని ప్రజలకు వివరించాలన్నారు. దశాబ్దాలుగా పోరాడి కార్మికులు ఎనిమిది గంటల పని దినం సాధించుకోగా, పారిశ్రామికవేత్తలకు కార్మికుల శ్రమను దోచి పెట్టేందుకు 12 గంటల పని దినం చేశారన్నారు. కార్మికులు సమ్మె హక్కు, సంఘంపెట్టుకునే హక్కు లేకుండా చేశారన్నారు. గత ఏడాది ఉపాధి హామీ కూలీలకు 8 కోట్ల పని దినాలు కల్పించగా ఏడాది ఆరున్నర కోట్లకు తగ్గించారన్నారు. ఉపాధి కూలీలకు రూ. 26 వేల కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు. ఉపాధి కూలీల రోజు కూలి రూ. 307 నుంచి 700 లకు పెంచాలన్నారు. కార్మికులకుసమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్మికులు కర్షకులు అన్ని వర్గాల ప్రజల హక్కుల సాధన కోసం సిపిఐ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాలను బలోపేతం చేసుకొని పోరాడాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జె చంద్రయ్య, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, వివిధ మండల నాయకులు ఎర్ర కుర్మయ్య,శాంతమూర్తి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నేడే తెలంగాణ ఎస్ఎస్సీ ఫలితాలు



**వనపర్తి,ఏప్రిల్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణలో పదో తరగతి ఫలితాలునేడు ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విడుదల కానున్నాయని తెలుస్తుంది. విద్యార్థులు ఏప్రిల్ 21 నుండి ఏప్రిల్ 4, 2025 వరకు జరిగిన పరీక్షలకు హాజరయ్యారు. సుమారు 5,09,403 మంది విద్యార్థులు (2,58,895 బాలురు, 2,50,508 బాలికలు) తమ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు.నేడు ఫలితాలను చెక్ చేసుకోవడానికి అధికారిక వెబ్సైట్లు లేదా ఇతర విశ్వసనీయ సైట్లను సందర్శించంవచ్చు "టీ ఎస్ ఎస్ఎస్సి 2025 ఫలితాలు కోరికీ మీ హాల్ టికెట్ నంబర్ను నమోదు చేసిన తర్వాత సబ్మిట్ సబ్మిట్ ఎంటర్ చేస్తే ఫలితం మార్కుల మెమో స్క్రీన్పై కనిపిస్తుంది. భవిష్యత్ సూచన కోసం డౌన్లోడ్ చేసి ప్రింట్ తీసుకోవచ్చు.

## గులాబీ జెండా సత్తాచాటారు

**- మాజీమంత్రి సబితాఇంద్రారెడ్డి**
**-రజతోత్సవ సభను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు సబితాఇంద్రరెడ్డి**



**మహేశ్వరం,ఏప్రిల్ 29 (నీలగిరి ఎక్స్ప్రెస్):** మహేశ్వరం, రాజేంద్రనగర్, చేవెళ్ల నియోజకవర్గాల ప్రజల ఐకమత్యానికి నిలువుటద్దమై తెలంగాణ చరిత్రలో నిలిచిపోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ మాజీ మంత్రి, సబితా ఇంద్రారెడ్డి, సభ విజయవంతానికి సహకరించిన ప్రజలందరికీ, నాయకత్వానికి, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. "సభ విజయవంతం చేయడంలో భాగస్వాములైన మహేశ్వరం నియోజకవర్గం ప్రజల ఐకమత్యం, పార్టీ శ్రేణుల అచంచల సమర్థత మర్చిపోలేనిది," అని ఆమె వ్యాఖ్యానించారు. "తండోపతండాలుగా తరలివచ్చి గులాబీ జెండా సత్తా చాటిన ప్రజలకు, టీవీల్లో లక్షల సంఖ్యలో వీక్షించిన వారికి నా హృదయపూర్వక అభినందనలు," అని సబితా ఇంద్రారెడ్డి అన్నారు.

## ఘనంగా జర్నలిస్ట్ గుర్రాల నాగరాజు జన్మదిన వేడుకలు

**- రాయగిరి సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమంలో బ్రెడ్ ప్యాకెట్,పండ్ల పంపిణీ**
**- పులే అంబేత్కర్ నాలెడ్జి సెంటర్ కు పుస్తకాల బహుకరణ**
**- మహనీయుల ఆలోచన విధానం ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఆర్ఎం ఫౌండేషన్ సేవలు**




**భువనగిరి,ఏప్రిల్ 29 ( నీలగిరి ఎక్స్ప్రెస్)** అర్ ఏం ఫౌండేషన్ చెర్మెన్, క్యూ న్యూస్ జర్నలిస్ట్, మూడ నమ్మకాల నిర్మూలన సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి, సామాజిక సేవకులు గుర్రాల నాగరాజు (జర్నలిస్ట్) పుట్టినరోజు సందర్భంగా రాయగిరిలోని సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమంలో బ్రెడ్ ప్యాకెట్ లు, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నా పుట్టినరోజు వేడుకలు వృద్ధ ఆశ్రమంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు సందర్భంగా తోచిన సేవ కార్యక్రమాలు చేస్తే ఒక్కరోజైనా వృద్ధుల, అనాథల కడుపు నింపిన వాళ్ళము అవుతామని అన్నారు. మహనీయుల ఆలోచన విధానం ప్రజల్లోకి తీసుకెళ్లడానికి పుస్తకాల పఠన ప్రధాన దారి అని అన్నారు. సైన్స్ నీ అర్థం చేసుకోనీ మూడ నమ్మకాలని నమ్మకుండా ప్రజలంత, మానసికంగా, ఆర్థికంగా బలపడాలని సూచించారు. మహనీయుల ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే అర్ ఏం ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. త్వరలో అర్ ఏం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం భువనగిరిలో పులే అంబేత్కర్ నాలెడ్జ్ సెంటర్ కి మహనీయుల చరిత్రలు, సైన్స్ కి సంబంధించిన కొన్ని పుస్తకాలను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వుదయం దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సుదగాని నవీన్ గౌడ్, నీలగిరి ఎక్స్ ప్రెస్ సబ్ ఎడిటర్ యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అలేటి నవీన్ , ప్రజ సాక్షి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మచ్చ రమేష్ , యూత్ కాంగ్రెస్ నాయకులు బచ్చే లింగస్వామి, గుర్రాల రామకృష్ణ, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరిలో పరిశ్రమలో భారీ పేలుడు





**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 29 ( నీలగిరి ఎక్స్ప్రెస్ )** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో మంగళవారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. మోటకొండూర్ మండలం కాటపల్లి లో గల ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో ఒక్కసారిగా పేలుడు సంభవించగా.. ఈ ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలు అయినట్టు సమాచారం. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. కాగా ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. భారీ పేలుడు దాటికి పరిశ్రమ భవనం కుప్పకూలి పోయింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పేలుడుకు గల కారణాలను విశ్లేసిస్తున్నారు. ఈ ప్రమాదంపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. అసలు నిజాలు పోలీసులకు,మీడియాకు తెలియజేయడం లేదు . దీనిపై నీలగిరి ఎక్స్ ప్రెస్ ప్రత్యేక దృష్టి పెట్టింది త్వరలో పూర్తి వివరాలతో మీ ముందుకు రాబోతుంది.

# భూ భారతితోనే భూ సమస్యలు పరిష్కారం





**-జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

**కడ్తాల్, ఏప్రిల్ 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి 2025 చట్టంతో భూసమస్యల పరిష్కారానికి భూభారతి ద్వారా పరిష్కారం దొరుకుతుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మంగళవారం కడ్తాల్ మండలంలోని ఎంబీఏ ఫంక్షన్ హాల్లో జరిగిన అవగాహన సదస్సులో ఈ చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించారు. సదస్సులో కలెక్టర్ వివరించడంతో, భూములపై రైతులకు సంపూర్ణ యాజమాన్య హక్కులను కల్పించేందుకు ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి వ్యవస్థను ప్రవేశపెట్టినట్లు స్పష్టం చేశారు. నూతన చట్టంలో 23 సెక్షన్లు, 18 నిబంధనలు ఉన్నాయి. భవిష్యత్తులో ఆధార్ తరహాలో భూములపై సర్వేలు నిర్వహించి, ఖచ్చితమైన హద్దుల వివరాలను సమగ్రమైన రూపంలో భూధార్లో పొందుపరిచేలా



చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ చట్టం ద్వారా సాదా బైనామా సమస్యలు వేగంగా పరిష్కారం పొందడంతో పాటు, వారసత్వ హక్కుల సంక్రమణకు ప్రత్యేకమైన మార్గాలను అందించడం జరుగుతుందని చెప్పారు. రైతుల కోసం వ్యవస్థ మరింత ఈ నిబద్ధతతో పని చేస్తుందని వివరించారు. ఈ చట్టంపై గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడంతో పాటు, రైతులకు అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. సదస్సులో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను కాపాడడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రుణమాఫీ వంటి సంక్షేమ చర్యలతో పాటు భూభారతి చట్టం రైతులకు మరింత బలాన్ని, హక్కులను అందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో టియుఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్, కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, అమనగల్ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ యాట గీత నరసింహ, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ ఛైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, తహసీల్దార్ ముంతాజ్ బేగం, ఎంపీడీవో సుజాత స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**-షాద్ నగర్ మార్కెట్ యార్డ్ నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**



**షాద్ నగర్, ఏప్రిల్ 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మంగళవారం షాద్ నగర్ మార్కెట్ యార్డ్ లో కొందుర్గ్ ప్రాథమిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ....రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని,రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, ఫరూఖ్ నగర్ ప్రాథమిక సహకార సంఘం ఛైర్మన్ బక్కన్న యాదవ్,కొందుర్గ్ ప్రాథమిక సహకార సంఘం ఛైర్మన్ దామోదర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మల్లేష్, కరుణాకర్ భాస్కర్ నవీన్, భరత్,రవినాయక్,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,అగ్గనూర్ బస్వం , ఇబ్రహీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు గౌడ్,సుదర్శన్ గౌడ్, హరినాథ్ రెడ్డి,నర్సింహులు, కుమారస్వామి గౌడ్,చంద్రశేఖర్, పురుషోత్తం రెడ్డి,శ్రీనివాస్, కుమారస్వామి గౌడ్,కొమ్ము కృష్ణ, మహబూబ్ షరీఫ్,రఘునందన్ సుదర్శన్,అనిల్,గంగనమోని సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**-మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో అన్నదానం**



**షాద్ నగర్, ఏప్రిల్ 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

షాద్ నగర్ మున్సిపాలిటీ 12వ వార్డు పెద్ద జానంపేట వివేకానందకాలనీలోని పోచమ్మ దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ తెలిపారు. విశ్వావసు నామ సంవత్సరం చైత్ర మాసం పురస్కరించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా అమ్మవారికి ముక్కుపుడక, బొట్టు, కండ్లు సమర్పించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ విశ్వం, మాజీ కౌన్సిలర్ వెంకట్రామిరెడ్డి, నాయకులు ప్రదీప్, రాఘమరెడ్డి, ముత్యాలు, యూత్ సభ్యులు, భక్తులు ఆర్ కైలాస్ నాథ్, ఆర్ ప్రసాద్, ఎస్ కుమార్, శ్రీశైలం విజయ్, భూషం నరేష్, తేజ, కాలనీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు మలగారి సుదర్శన్, పి సంతోష్, ఎం రవి, సురేష్, పి సాయి, కృష్ణ, నరేందర్, నరేష్, యూత్ సభ్యులు జీవన్, చింటూ, సాయి, శ్రీకాంత్ హరీష్, మహిళలు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ మ్యాప్ ను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్

**-మంత్రి శ్రీధర్ బాబు సైతం ఫ్యూచర్ సిటీ పనులు పరిశీలిస్తున్నారు అన్న కేఎల్ఆర్**



**మహేశ్వరం, ఏప్రిల్ 29(నీలగిరిఎక్స్‌ప్రెస్):**

రాష్ట్రానికే ఐకానిక్ సిటీగా మారనున్న ఫ్యూచర్ సిటీ మ్యాప్ ను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. 300 ఫీట్ల రోడ్ సహా కంపెనీలు వచ్చే ప్రాంతాలను గుర్తించారు. మహేశ్వరం మహానగరం మారే క్రమంలో రోడ్ల విస్తరణ, డ్రైనేజీ, కంపెనీలు స్థాపించే ప్రాంతాల్లో దగ్గర ఉన్న గ్రామాలకు ఎంతో మేలు జరగనుందని చెప్పారు. ఇప్పటికే భూముల విలువలు భారీగా పెరిగాయని... భవిష్యత్ లో కోకాపేటను మించనున్న అనువైన ప్రాంతంగా కందుకూరు, మహేశ్వరం మారనుందని కేఎల్ఆర్ అన్నారు.ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ గా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి ప్రపంచ స్థాయి సంస్థలను రప్పిస్తున్నారని కిచ్చెన్న గుర్తు చేశారు.ఐటీశాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు సైతం ఫ్యూచర్ సిటీ పనులు పరిశీలిస్తూ... అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారని లక్ష్మారెడ్డి తెలిపారు.ఇప్పటికే స్కిల్ యూనివర్సిటీ పనులు శరవేగంగా నడుస్తున్నాయని కేఎల్ఆర్ గుర్తు చేశారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా పెద్ద రోడ్లు, మౌలిక వసతుల కల్పన జరుగుతుందన్నారు.ద

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# రామగిరి ఆలయ భూములను కాపాడండి



**కల్వకుర్తి, ఏప్రిల్ 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతిపేట గ్రామానికి చెందిన రామగిరి దేవాలయ భూములను కాపాడాలని హైదరాబాదులోని రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి గారికి గ్రామస్తులు, బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు దేవాలయ భూములకు సంబంధించి ఐదు వందల నలభై ఎకరాల భూములలో,వంద ఎకరాలకు పైగా ఉన్న కొండను తవ్వి,కొంతమంది కాంట్రాక్టరులు ఇష్టానుసారం తవ్వకాలు జరిపి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని,అట్టి భూములను కాపాడాలని,మట్టిని అక్రమంగా తవ్విన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్,మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్,మాజీ టౌన్ ప్రెసిడెంట్ బోడ నరసింహ, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ శ్యామ్ సుందర్ మరియు రఘుపతిపేట గ్రామస్తులు మల్లికార్జున్ రెడ్డి, వినయ రెడ్డి, రమేష్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, బోర్డు సభ్యుడు





**ఆమనగల్లు, ఏప్రిల్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ఆమనగల్లు బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం నాడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు ఠాగూర్ బాలాజీసింగ్ బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఘనంగా సత్కరించారు. పూల మాలలు, శాలువాలతో అభినందనలు తెలియజేశారు. కార్యాలయ సందర్శన అనంతరం న్యాయవాదుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఇందులో సబ్ కోర్టు ఏర్పాటు, నూతన కోర్టు భవన నిర్మాణానికి స్థల సేకరణ, ఆమనగల్లు కోర్టు అభివృద్ధికి సంబంధించిన అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్, మాజీ అధ్యక్షులు మల్లేపల్లి జగన్, లక్ష్మణ శర్మ, ఉపాధ్యక్షులు ఏర్పుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు యాదవ్, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్, కోశాధికారి కొప్పు కృష్ణ, గ్రంథాలయ కార్యదర్శి వస్పుల మల్లేష్, క్రీడా-సాంస్కృతిక కార్యదర్శి శేఖర్, న్యాయవాదులు గణేష్ గౌడ్, మల్లేష్, సంతోష్, శేఖర్, దేవేందర్, శ్రీనివాస్, నరేందర్, శిరీష్, మహేష్, శివ, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# నృత్య శిక్షణ శిబిరాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి, ఏప్రిల్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలోని జె ఎస్ డాన్స్ అకాడమీ శేఖర్ మాస్టర్ ఆధ్వర్యంలోవేసవి కాల నృత్య శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు, ఈ శిక్షణ శిబిరానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , మాజీమంత్రి చిత్తరంజన్ దాస్ లు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 17 సంవత్సరాల నుండి కల్వకుర్తి పట్టణంలో ఎంతోమంది నృత్య కళాకారులను తీర్చిదిద్ది వారిని సినీ టీవీ రంగంలో ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దారని వారన్నారు. లారెన్స్ ను అద్భుతమైన డాన్స్ మాస్టర్ లాగా అందించిన ఏకైక సంస్థ జె ఎస్ డాన్స్ అకాడమి అని అన్నారు . విద్యార్థిని విద్యార్థులను యువతి యువకులను శారీరక మానసిక ఉల్లాసం కోసం వారిలో సృజనాత్మకత శక్తిని పోటీ తత్వాన్ని పెంపొందించడం కొరకు వేసవికాలం నూతన శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా పిల్లలు వేసవి సెలవులను వృధా చేయకుండా కళ ను నేర్చుకోవడానికి అవకాశం లభిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, సూర్య ప్రకాష్ రావు, మధు, శ్రీనివాసులు, ఎజాజ్, శాన్ వాజ్ ఖాన్, బిజెపి నాయకులు దుర్గ ప్రసాద్, బాబి, సీఐ నాగార్జున, డాక్టర్ శివరాం, ఎంఈఓ శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రైతులకు ప్రభుత్వానికి మధ్య వారధి రైతు కమిషన్

-రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి.
-ఆరునెలలుగా చేసిన కార్యక్రమాలపై సమీక్షించుకున్న కమిషన్
-నకిలీ విత్తనాలను అరికట్టాలంటే విత్తన చట్టమే కీలకం.
-ప్రతి రైతుకు భూ భారతి పై అవగాహన కల్పించాలి.
-రానున్న రోజుల్లో కమిషన్ చేసే కార్యక్రమాలపై చర్చించిన చైర్మన్, సభ్యులు.



**హైదరాబాద్, ఏప్రిల్ 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఈరోజు వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ కార్యాలయంలో చైర్మన్ కోదండరెడ్డి అధ్యక్షతన కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాములు నాయక్, భవానీ రెడ్డి, భూమి సునీల్, గడుగు గంగాధర్, చెవిటి వెంకన్న యాదవ్ లు పాల్గొన్నారు. వ్యవసాయ మరియు రైతు కమిషన్ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు చేసిన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతు కమిషన్ ఏర్పడిన ఆరు నెలల కాలంలో కమిషన్ అనేక కార్యక్రమాలు నిర్వహించిందని, రైతాంగానికి అండగా నిలిచిన విషయాలను గుర్తుచేసుకున్నారు. ఈ ఆరు నెలల్లో రైతు కమిషన్ పలు జిల్లాలో పర్యటనలు, సమీక్షలు, సమావేశాలు చేపట్టడమే కాదు, రైతులు, రైతు సంఘాల నేతలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, మేధావుల నుండి పలు అంశాలపై అభిప్రాయ సేకరణ చేసింది. ప్రధానంగా ములుగు జిల్లాలో మొక్కజొన్న విత్తనోత్పత్తి విషయంలో మల్టీనేషనల్ కంపెనీలు చేసిన మోసాలను కమిషన్ వెలికి తీయడమే కాదు.. రైతులకు న్యాయం చేసేలా చర్యలు చేపట్టింది, నష్టపరిహారం అందేలా చూసింది. అలాగే సూర్యాపేటలో నకిలీ వరి విత్తనాలతో మోసపోయిన రైతులకు నష్టపరిహారం అందించేలా కమిషన్ కృషిచేసింది. ఇక నిజామాబాద్ జిల్లాలో పర్యటించి, పసుపు రైతుల సమస్యలు తెలుసుకుంది. పసుపు బోర్డు ఏర్పాటులో కమిషన్ కీలకంగా వ్యవహరించిన విషయాన్నీ ఈ సందర్భంగా గురుచేసుకున్నారు. వరంగల్ ఎనుమాముల మార్కెట్ లో దళారుల మోసాలు, మార్కెట్ అధికారుల నిర్లక్ష్యం కమిషన్ పర్యటనతోనే వెలుగులోకి వచ్చాయి. అదే ఎనుమాముల మార్కెట్లో పత్తి కొనుగోళ్ల విషయంలో సీసీఐ అధికారుల మోసపూరిత వ్యవహారంతో నష్టపోతున్న పత్తి రైతుల విషయాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లింది. కేంద్రప్రభుత్వం కొత్తగా తీసుకొస్తున్న నూతన మార్కెట్ పాలసీ విధానాన్ని వ్యతిరేకించింది. దాని ద్వారా జరిగే నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపింది. ఆదర్శ రైతు వ్యవస్థను మళ్లీ తీసుకురావాలని, మేజర్ నుండి మైనర్ ఇరిగేషన్ ను విడదీసి నీటి సంఘాలను ఏర్పాటు చేసి.. రైతులకు బాధ్యత ఇవ్వాలని ప్రభుత్వానికి సూచన చేసింది. ఇక ధరణి స్థానంలో ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేలా కమిషన్ ఆధ్వర్యంలో ముందుగా నాగర్ కర్నూల్ జిల్లాలో అవగాహన సదస్సులను చేపట్టింది. ప్రతి రైతుకు భూ భారతి ఆవశ్యకత తెలిసేలా అవగాహన సదస్సులు ఏర్పాటుచేయాలని ప్రభుత్వానికి రైతు కమిషన్ సూచన చేసింది. రైతులు నకిలీ విత్తనాలతో నష్టపోకుండా ఉండాలంటే సమగ్ర విత్తన చట్టం అవసరమని.. రాష్ట్రంలో విత్తన చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వానికి సూచించింది. ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో రైతు కమిషన్ విత్తన చట్టంపై సమావేశమైంది. విత్తన చట్టం రూపొందించడానికి కమిషన్ కృషి చేయాలనీ అవసరం ఉందని ఈ రోజు సమావేశంలో చర్చించారు. ఇక రానున్న రోజుల్లో కూడా రైతు కమిషన్ చేపట్టాల్సిన కార్యక్రమాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.

# కళ్యాణ మహోత్సవ వేడుకకు ఆహ్వానం

-శుభలేఖలను అందజేసిన పెద్దపులినాగారం గ్రామస్తులు



**మహేశ్వరం, ఏప్రిల్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన... పిఎసిఎస్ చైర్మన్ మంచే.పాండు యాదవ్ ఆధ్వర్యంలో.... మాజీ ఉపసర్పంచ్, లతీఫ్ ఖాన్ తన కుమారుడి పెళ్లికి రావాలని.. మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డిని కోరారు అలాగే ఆయిల రమేష్ గౌడ్, తన కుమారుడి కళ్యాణ మహోత్సవ వేడుకకు రావాలని కోరారు... ఈ యొక్క కార్యక్రమంలో పిఎస్ సిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, బండారి లింగం ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శివకుమార్ గౌడ్, నందు పల్లి రాజు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, చాన్ పాషా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అమీర్పేట రాములు, ఆయిల రమేష్ గౌడ్, తదితర ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సంస్థ అభివృద్దే ప్రతి ఉద్యోగి లక్ష్యం కావాలి

**చెంగిచెర్ల ఏప్రిల్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆర్టీసీ సంస్థ అభివృద్దే ప్రతి ఉద్యోగి లక్ష్యం కావాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో ప్రగతి చక్ర అవార్డుల పురస్కారాలలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉద్యోగులకు అభినందన సభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అత్యధిక ఆదాయం తీసుకువచ్చిన కండక్టర్లు,ఇందనం ఆదాచేసిన డ్రైవర్లు, బస్సులను సక్రమంగా మెయింటెనెన్స్ చేసిన మెకానిక్ లను శాలువాలతో సన్మానించి నగదు బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేసినప్పుడే ఆదాయం పెంచుకోగలుగుతామన్నారు. డ్రైవర్లు రోడ్డు ప్రమాదాలను నివారించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రయాణికులను ఆదరించి వారి మన్నలను పొందడం ద్వారా ఆదాయాన్ని మరింత పెంచుకోవచ్చని సూచించారు. సమయపాలనకు పాటించి ప్రయాణికుల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) చంద్రమౌళి, అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) శేషి రెడ్డి, ఈడబ్ల్యుబి సభ్యులు పద్మావతి,వెంకటేష్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు .

# గెలుపే లక్ష్యంగా పనిచేయండి

-కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
-భాజపా శ్రేణులకు పిలుపునిచ్చిన బిజెపి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్
-మండల సమావేశం నిర్వహించిన బిజెపి మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి



**కొత్తూరు, ఏప్రిల్ 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గెలుపే లక్ష్యంగా పనిచేయాలని భారతీయ జనతా పార్టీ శ్రేణులకు మండల సమావేశంలో జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. కొత్తూరు మండలంలోని ఇన్ములనర్వ వెంకటేశ్వర స్వామి టెంపుల్ దగ్గర బిజెపి కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈయొక్క సమావేశానికి ముఖ్య అతిథి గా బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య లు పాల్గొనడం జరిగింది. రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను గడప గడప తీసుకెళ్ళినప్పుడే విజయం సాధిస్తామన్నారు.. కాంగ్రెస్ పై ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారు. రానున్న కాలంలో తెలంగాణలో బిజెపియే సమర్థవంతమైన పార్టీ అని, ప్రజల్లో దూసుకుపోతున్న ఏకైక పార్టీ బిజెపి పార్టీ అంటూ, కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని మనం సద్వినియోగ పర్చుకొని పల్లె పల్లెనా, పట్టణ ప్రాంతాల్లో బిజెపి విజయ దుందుభి మోగించేలా ప్రతి కార్యకర్త కష్టపడాలని అన్నారు. ఈయొక్క కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్, బావాండ్ల మాణిక్యం, రంగాపూర్ అశోక్ గౌడ్, మంగలి రమేష్, సత్యం, శ్రవణ్, చంద్రశేఖర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, కుమార్, శివలింగం, గణేష్, వనం శ్రీనివాస్, నవీన్, శివ, రాఘవేందర్ గుప్తా, హనుమంత్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

**-జల్పల్లి మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం**





**జల్పల్లి,ఏప్రిల్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి 16వ వార్డులో నెలల తరబడి కొనసాగుతున్న డ్రైనేజీ సమస్య ప్రజల ఆరోగ్యానికి పెద్ద ముప్పుగా మారింది. పొంగిపొర్లుతున్న డ్రైనేజీ నీటి ప్రభావంతో ప్రజలు దయనీయ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారు. స్థానిక ప్రజల నిరంతర అభ్యర్థనలు, అసంతృప్తులు పట్టించుకోకుండా మున్సిపల్ సిబ్బంది, అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. ఈ సమస్యపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన స్థానికులు, దీనివల్ల ఎదురు పడుతున్న సమస్యల గురించి ఆందోళన వెలిబుచ్చారు. "ఇలాంటివి నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ప్రజలు మరింత ఇబ్బందులు పడితే, పూర్తి బాధ్యత మున్సిపల్ సిబ్బందిదే కావాలి" అని వారు పేర్కొన్నారు. డ్రైనేజీ సమస్యపై ప్రజల తరఫున కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సి. నవీన్ గౌడ్ స్పందించి, 17వ వార్డు సభ్యులతో కలిసి ఈ అంశాన్ని అధికారులకు వినతిపత్రం అందించారు. 18వ వార్డు కౌన్సిలర్ కే. లక్ష్మీ నారాయణ కూడా ఈ సమస్యపై కార్యాచరణకు సహకరించారు. ప్రస్తుత పరిస్థితి నుంచి ప్రజలను విముక్తి చేయడంలో అధికారులను మరింత చురుకుగా పనిచేయాలని కోరారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సమస్య పరిష్కారానికి మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ముందడుగు వేయాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో గోల్ మాల్..?



(మొదటి తరువాయి)



విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్లు ఎవరికి ఇవ్వాలి అనేది ఇందిరమ్మ కమిటీలు వాళ్ల గురించి పూర్తిగా విచారణ చేసి నిజమైన నిరుపేదలకు ఇళ్లు ఎంపిక చేయాల్సి ఉండగా ఆ జాబితా రాజకీయ నాయకుల చేతుల్లో , కార్యాలయానికే పరిమితమైనట్లు ఆరోపణలు ఉన్నాయి. నాయకులు సిఫారసు చేసిన జాబితానే తీసుకుని అధికారులు విచారణకు వెళ్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది అధికార పార్టీ కనుసన్నల్లోనే ఈ వ్యవహారం జరుగుతోంది అంటూ ఆరోపణల ఉన్నాయి. ప్రతి పక్ష పార్టీ ఎమ్మెల్యే ఉన్న చోట కూడా అధికార పార్టీ నే పెత్తనం చెలాయిస్తూ వాళ్ళ ఖరారు చేసిన వారికే ఇల్లు ఇవ్వాలని నిర్ణయిస్తున్నారు అని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యేలు హామీ ఇచ్చిన కుటుంబాల పేర్లు జాబితాలో కనిపించకపోవడం గమనార్హం, కొంతమంది నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని అబాసుపాలు చేస్తున్నారని కింది స్థాయి క్యాడర్ చర్చించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఎంపికలో గోల్ మాల్ జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక అధికార పార్టీ నేతల చేతుల్లో ఉన్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఉండడానికి గూడు లేని నిరుపేదల కుటుంబాలను అటుంచి ధనికులు, ఉద్యోగులు, భూస్వాములు, ఇల్లు ఉన్న వారికే ప్రాధాన్యం ఇవ్వడం ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా ఉందని స్థానికంగా చర్చ జరుగుతుంది. ఇందిరమ్మ కమిటీలకు సమాచారం లేకుండా నాయకుల ఒంటెద్దు పోకడతో పార్టీలో అంతర్గత విభేదాలు భగ్గు మంటున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్ పథకానికి 77.18 లక్షల దరఖాస్తులు రాగా.. పరిశీలన అనంతరం 36.03 లక్షల మంది అర్హులుగా తేల్చారు. మిగిలిన 41.15 లక్షల మంది అనర్హులుగా గుర్తించబడ్డారు. దాదాపు ప్రభుత్వం 70 శాతం నిరుపేదలకు అన్యాయం చేస్తూ డబ్బు, దళారులకు, నాయకులకు అనర్హులకు ఇళ్లు ఎంపిక చేస్తున్నారు అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అధికారులు ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాలుగా వర్గీకరించారు. వాటిలో పూర్తిగా అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ మొదట ఎల్ 1 జాబితాలో ఉన్న వారినే ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేయాల్సి ఉండేది. కానీ ఆ జాబితా కేవలం ,కార్యాలయానికే పరిమితమైనట్లు ఆరోపణలు ఉన్నాయి. నాయకులు సిఫారసు చేసిన జాబితానే తీసుకుని అధికారులు విచారణకు వెళ్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. నాయకులు సిఫారసు చేసిన జాబితాల్లో ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే కొందరు ఉద్యోగుల పేర్లు, సంపన్నవర్గాలకు చెందిన వారి పేర్లు ఉన్నట్లు సమాచారం. జాబితాల్లో పేర్లు వచ్చిన వారి వద్ద సదరు నాయకులు మా ముడుపుల సంగతి మర్చిపోవద్దని పదే పదే గుర్తుచేస్తున్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. కొంతమంది నాయకుల, స్వార్ల ప్రయోజనాలకు ప్రభుత్వాన్ని అబాసు పాలు చేస్తున్నారని అధికార పార్టీలో కింది స్థాయి క్యాడర్ చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే హామీ ఇచ్చిన కుటుంబాల పేర్లు అస్సలు ఏ జాబితాలోనూ కనిపించకపోవడంతో లబ్ధిదారులు అగ్రహంతో ఉన్నట్లు తెలిసింది. ఇండ్ల మంజూరు ఎంపికలో అధికార పార్టీ నాయకులు తల దూర్చడంతో అధికారులు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిసింది. ఉద్యోగులు, భూస్వాములు ఆర్థికంగా మెరుగైన నాయకులు, కార్యకర్తలకు, ఇండ్లున్న వారికి కాకుండా స్థలం ఉండి ఇల్లు లేని నిరు పేదలను న్యాయం చేసేలా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సగం మంది అనర్హులే..

**- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించినట్లుగా, ఇందిరమ్మ ఇళ్లు అసలైన నిరుపేదలకు గృహాలు కల్పించడం లేదు. ఆవాస్తవ సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక జరగుతోంది, కమిటీల సిఫార్సుల ఆధారంగా మాత్రమే ఎంపికలు జరుగుతున్నాయని. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులు వెంటనే దొరుకుతున్న అవకతవకలపై స్పందించి, సర్వే ప్రక్రియను పునఃసమీక్షించి, అర్హులైన వారికి గృహాలు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఇల్లున్నవారికి ఇంకొక ఇల్లు.. ఇల్లులేనివారికి హామీల్లోనే ఇల్లు..!

**- ఆలేరు మాజీ ఎమ్మెల్యే , బిఆర్ఎస్ సీనియర్ లీడర్ బూడిద బిక్షమయ్య గౌడ్**



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ ఇళ్లు' పథకం లక్ష్యం పూర్తిగా విఫలం అయింది.. నిరాశ్రయులు , ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు భద్రమైన గృహాలను అందించడం.అయితే, తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకం అసలైన గమ్యాన్ని త్రుటిలో తప్పిస్తున్నరూ ఇటీవల విడుదలైన తొలి విడత లబ్ధిదారుల జాబితాలో పంచాయతీ కమిటీ సభ్యుల కుటుంబసభ్యులు వంటి అర్హత లేని వ్యక్తులు ఎంపికై ఉండటంతో అసలైన నిరుపేదలకు గృహ కల నెరవేరకుండా పోయింది ప్రజాప్రతినిధులు , కమిటీ సభ్యులు ప్రత్యక్ష ప్రమేయంతో లబ్ధిదారుల ఎంపికను వక్రీకరించారు. పారదర్శకత లేకుండా జరిగిన ఎంపిక ప్రక్రియలో అసలైన అర్హులను నిర్లక్ష్యం చేయడం వల్ల, నిజమైన అవసరమైనవారికి తీవ్ర నష్టం జరుగుతోంది.

# జాగ్రత్తలు పాటిద్దాం... వడదెబ్బ నుండి రక్షించుకుందాం

**-ఎండ ఎక్కువ ఉన్న రోజులలో... గొడుగు తప్పనిసరి వాడండి**


**- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



**హైదరాబాద్,ఏప్రిల్ 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహేశ్వరం, రాజేంద్రనగర్, చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు వేసవిలో ఎదురయ్యే వడదెబ్బ ప్రభావాలపై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సూచనలు చేశారు. ఎండల తీవ్రత అధికంగా ఉండే మే మాసం నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం కోసం జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. వేసవిలో ఎండల ప్రభావాన్ని తగ్గించుకునేందుకు చేయాల్సిన మార్గాలను వివరించేందుకు ఆమె ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఎండలో ఎక్కువ సేపు పనిచేసేటప్పుడు శరీర ఉష్ణోగ్రతలు అధికమై వడదెబ్బ బారిన పడే అవకాశం ఉన్నందున, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఎల్లప్పుడూ చల్లటి ప్రదేశాల్లో ఉండాలని, తగినంత నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవాలని సూచించారు. తలనొప్పి, తలతిరగడం, వాంతులు, జ్వరం వంటి లక్షణాలను బట్టి వెంటనే చికిత్స తీసుకోవాలని చెప్పారు. వేసవి కాలంలో ప్రజల కోసం తాగునీటి వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దూదితో నేయబడిన లేత రంగు వస్త్రాలు ధరించి, ఎండలో ముంచునే ప్రభావం తప్పించుకోవడం ముఖ్యం అని ఆమె వివరించారు. ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తగు జాగ్రత్తలు పాటిస్తూ, వేసవి ఎండల ప్రభావాన్ని తట్టుకోగలగాలని సబితా ఇంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, మహేశ్వరం ప్రజల ఆరోగ్య భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవడం మానవతా బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.

# 94, 95 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-చిన్న గోల్కొండ గ్రామంలో... పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**



**మహేశ్వరం, ఏప్రిల్ 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన షాహబుద్దీన్ ఖాన్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది 1994, నుండి 1995 వరకు పదవ తరగతి బ్యాచ్ చిన్న గోల్కొండ గ్రామంలో చదువుకోవడం జరిగింది.ఈ క్రమంలో ఈరోజ స్నేహితులందరూ ఒకే చోట కలవడం ఆనందకరమని తెలియజేయడం జరిగింది యొక్క కార్యక్రమంలో.... సిహెచ్ నవీన్, దేవేందర్ గౌడ్, భాస్కర్ గౌడ్, వెంకటేష్, బ్రహ్మానందం, మల్లేష్, రామానుజనేయులు, శ్రీ రాజు, రఘురాం రెడ్డి, దశరథ, విజయ్ కుమార్, బాబయ్య, హరిచందర్, బుజ్జాట, ఏం స్వప్న, టి సప్న, శారద, అండాలు, విజయ, సంతోష, హేమలత, సరిత, జోష్ణ, సహేద బేగం, మంజుల, జయమ్మ, లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, సత్యం, బాలకృష్ణయ్య ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# సీనియర్ విలేకరికి జన్మదిన శుభాకాంక్షలు

**హైదరాబాద్,ఏప్రిల్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పత్రికా రంగంలో ఎనలేని సేవలు అందిస్తున్న ప్రముఖ సీనియర్ విలేకరి గుర్రాల నాగరాజు కు తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరాం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాగరాజు చేసిన సేవలను కొనియాడుతూ వారు జీవితంలో మరింత ఎదగాలని ఆకాంక్షించారు.

# ఘనంగా బిజెపి సీనియర్ నాయకులు చిటుగోరి సీతారాం రావు జన్మదిన వేడుకలు



**ఆమనగల్,ఏప్రిల్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)** బీజేపీ సీనియర్ నాయకులు చిటుగోరి సీతారాం రావు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు అభిమానులు సీతారాం రావును శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నిట్ట కొండల్, గోరేటి శివ మహిపాల్ రెడ్డి, కలకొండ కృష్ణయ్య, గునుగంటి తిరుపతి, గోరటి మహేష్, కుమార్, పాల్గొన్నారు.